క్లుప్తంగా

'శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు'

భైంసాటౌన్: సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ ఎల్.శ్రీను హెచ్చరించారు. భైంసా మండలం బిజ్జూరు గ్రామానికి చెందిన బద్దం భోజారెడ్డి ఓ యూట్యూబ్ ఛానల్‌లో 'కాశ్మీర్‌లా మారబోతున్న భైంసా..?' అనే కార్యక్రమం పేరిట ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఇంటర్వ్యూ వీడియోను సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారన్నారు. భైంసాలో ఏదో జరగబోతుందని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టు చేశారని.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు.

భైంసారూరల్ సీఐగా నైలు



బాధ్యతలు స్వీకరిస్తున్న నైలు

భైంసారూరల్: భైంసా రూరల్ సీఐగా నైలు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ చంద్రశేఖర్ బదిలీపై ఇచ్చోడకు వెళ్లారు. ఇచ్చోడలో పని చేస్తున్న సీఐ నైలు బదిలీపై భైంసారూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. నూతన సీఐకి ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అందుబాటులో ఎరువులు, విత్తనాలు

ముథోల్: మండలకేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చైర్మన్ వెంకటేశ్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఏపీ ఐపీఎల్ రూ.1350, ఐపీఎల్ 20–20 రూ.1120, సూపర్ ఎస్ఎస్‌పీ రూ.500, పొరీలు 15కేజీ–24 రూ.2400, వడ్లు 25కేజీ 1010 రూ.883గా ధరలు ఉన్నాయని పేర్కొన్నారు. కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ



నోట్‌బుక్‌లు అందుకుంటున్న విద్యార్థులు

మామడ: మండలంలోని పోతారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం కావేటి పోతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.9,050 విలువైన నోట్‌బుక్‌లను అందించారు. ఎన్ఆర్ఐ కావేటి శ్రీనివాస్ కుమారుడు శశాంక్ జన్మదినం సందర్భంగా నోట్‌బుక్‌లు విరాళంగా అందించినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త రవీందర్, కంటివైద్యులు కృష్ణంరాజు, నిర్మల్ సేవా సమితి అధ్యక్షుడు నాయిడి రమేశ్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ చిన్నయ్య, హెచ్ఎం రాజేశ్వర్, ఉపాధ్యాయులు భూమన్న, శ్రీనివాస్ ఉన్నారు.

పచ్చదనంతో కళకళలాడాలి


కుంటాల: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలతో పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలని మండల ప్రత్యేకాధికారి మసార్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అంబకంటి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీ పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, కార్యదర్శి ఉత్తం తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	50
వంకాయ	50
బెండకాయ	50
పచ్చిమిర్చి	100
కాకరకాయ	70
బీరకాయ	60
క్యారెట్	120
గోరుచిక్కుడు	50
కొత్తిమీర	120
అల్లం	200
ఎల్లిగడ్డ	140
ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20

– నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : అస్విన్స్
నారాయణ : ఆదిపురుష్

ఉద్యోగార్థులకు పఠన కేంద్రాలు



ఎల్లపెల్లిలో ప్రారంభానికి సిద్ధంగా రీడింగ్ రూమ్

- ఏకాగ్రత పెంపొందించడమే లక్ష్యం
- యువత, నిరుద్యోగుల కోసం పబ్లిక్ రీడింగ్ రూంలు
- జిల్లాలో 20 పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు

నిర్మల్‌చైన్‌గేట్: ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న యువతకు ఉపయోగపడేలా జిల్లాలో పబ్లిక్ రీడింగ్ రూం(పఠన కేంద్రం)లు ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపాలిటీలు, మేజర్ పంచాయతీల్లో ఏర్పాటుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చర్యలు చేపట్టింది. వీటిల్లో పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్, వివిధ రకాల దినపత్రికలను అందుబాటులో ఉంచనున్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా 20 రైడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణకు జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులు ఖర్చు చేయనుంది.

పంచాయతీల్లో మినీ గ్రంథాలయాలు..

జిల్లాలో 18 మండలాలు ఉండగా.. కొత్తగా 20 పబ్లిక్ రీడింగ్ రూంలను ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసింది. వీటి నిర్వహణ బాధ్యత జిల్లా గ్రంథాలయ సంస్థదే. కొత్త వాటిని ఏర్పాటు చేసే భవనాల్లో వసతుల కల్పన, ఫర్నీచర్ సమకూర్చడం కోసం పరిస్థితులను బట్టి రూ.2.50 లక్షల వరకు వెచ్చించాలని నిర్ణయించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఒక్కో పబ్లిక్ రీడింగ్ రూం కోసం నెలకు రూ.2 వేల చొప్పున కేటాయిస్తారు. ఈ నిధుల్లోంచి రూ.వెయ్యితో పుస్తకాలు, దినపత్రికలు కొనుగోలు చేయాలి. మిగతా సొమ్ము నిర్వాహకులకు గౌరవ వేతనంగా చెల్లించాలని నిర్ణయించారు. ఇందుకోసం పంచాయతీ కార్యాలయంలోనే ప్రత్యేక గది కేటాయిస్తున్నారు.

జిల్లాలో ఏర్పాటు కానున్న రీడింగ్‌రూంలు

మండలం	గ్రామ పంచాయతీ
నిర్మల్‌రూరల్	కొండాపూర్
నిర్మల్‌రూరల్	ఎల్లపెల్లి
సారంగపూర్	సారంగపూర్
మామడ	పొన్కల్
మామడ	దిమ్మదుర్తి
లక్ష్మణచాంద	వడ్యాల్
దిలావర్‌పూర్	గుండంపల్లి
నర్సాపూర్(జి)	గొల్లమాడ
లోకేశ్వరం	లోకేశ్వరం
పెంబి	పెంబి
కడెం	లింగాపూర్
ఖానాపూర్	పాతఎల్లాపూర్
ముథోల్	ముథోల్
భైంసారూరల్	పెండల్దారి
సోన్	న్యూవెల్మల్
సోన్	సోన్
తానూరు	తానూరు
కుంటాల	కుంటాల
బాసర	కిర్గుల్(కె)
కుభీర్	పార్డి(బి)

వారం రోజుల్లో పూర్తి

జిల్లావ్యాప్తంగా 20 పబ్లిక్ రీడింగ్ రూంల ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించాం. మంగళవారం సారంగపూర్ మండలంలో ఏర్పాటు చేశారు. మిగతావి పది రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. రీడింగ్ రూంల్లో దినపత్రికలు, స్టడీ మెటీరియల్ కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగులకు రీడింగ్ రూంలతో మేలు జరుగుతుంది. – లక్ష్మీరాజ్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

శ్యామప్రసాద్ ముఖర్జీకి నివాళి

ఖానాపూర్: భారతదేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు శ్యామప్రసాద్ చేసిన పోరాటం ఆదర్శమని బీజేపీ నాయకులు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. శుక్రవారం వారి వర్ధంతి పురస్కరించుకొని బలిదాన్ దివస్ నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తోకల బుచ్చన్న, డి.మల్లయ్య, అంకం మహేందర్, తిరుమలగిరి, గోపాల్‌రెడ్డి, ఆనంద్, పరమేశ్వర్‌గౌడ్, రాజశేఖర్, సూపరింటెండెంట్ వంశీమాధవ్, సిబ్బంది ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోనీ బీజేపీ కార్యాలయంలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్కుంట నరేందర్, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, నవీన్, మహేశ్, లక్ష్మణ్, రాజు, గంగాధర్, కాళిదాసు పాల్గొన్నారు.



లోకేశ్వరం: కిష్టాపూర్‌లో నాయకుల నివాళి

లోకేశ్వరం: మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముథోల్ అసెంబ్లీ బీజేపీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మహేశ్‌గౌడ్, సురేందర్, ధర్మపురి, మహేందర్, సంతోశ్, సాయికుమార్ పాల్గొన్నారు.



భైంసాలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ ఆధ్వర్యంలో బలిదాన్ దివస్

భైంసాటౌన్: బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోశెట్టి, నాగనాథ్, అనిల్, మారుతి ఉన్నారు.

'కేంద్ర పథకాలు ఇంటింటికీ వివరిస్తాం'

భైంసాటౌన్: బీజేపీతోనే దేశంలో సుపరిపాలన సాధ్యమవుతోందని.. ప్రధాని మోదీ హయాంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం భైంసా పట్టణంలోని ధోబి గల్లి, బోయిగల్లి పోలింగ్‌బూత్‌ల్లో ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలతో ప్రచారం చేశారు. అంతకుముందు శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకుని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. దిలీప్, భూమేశ్, భూమన్న, రాజు, గణేశ్ తదితరులున్నారు.



పథకాలు వివరిస్తున్న మోహన్‌రావు పటేల్

ఖానాపూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాతఎల్లాపూర్ బూత్ అధ్యక్షుడు ఎత్తరి పుల్లయ్య కోరారు. శుక్రవారం మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. కుడుదుల మహేశ్, సాయి, నర్సయ్య, సంతోశ్, రాము తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంచారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నరేందర్, శేఖర్, సాయికృష్ణ, మహేశ్, లక్ష్మణ్, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ సీఐకి పదోన్నతి

ఖానాపూర్: ఖానాపూర్ సీఐ బి.నారాయణనాయక్‌కు డీఎస్పీగా పదోన్నతి లభించింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం 141 మంది సీఐలకు ప్రభుత్వం డీఎస్పీలుగా ప్రమోషన్ ఇచ్చింది. ఇందులో ఖానాపూర్ సీఐకి పదోన్నతి లభించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మండపేటకు చెందిన నారాయణనాయక్ 1996లో బెజ్జూర్ ఎస్సైగా విధుల్లో చేరారు. తర్వాత కాగజ్‌నగర్, దేవాపూర్, జన్నారం, మంచిర్యాలటౌన్, సోమగూడెం, నస్పూర్‌లో ఎస్సైగా పనిచేశారు. 2010లో సీఐగా పదోన్నతి పొంది సీబీసీఐడీ సీఐగా వరంగల్‌లో పనిచేశారు. అనంతరం రామగుండం, శ్రీరాంపూర్, లక్సెట్టిపేట, మంచిర్యాలలో పనిచేసి ఖానాపూర్‌కు బదిలీపై వచ్చారు.

బ్యాంకు రుణాలపై అవగాహన

సోన్: బ్యాంకు తక్కువ వడ్డీ రేటుకు అందిస్తున్న రుణాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని మాదాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకుశాఖ మేనేజర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం లోకల్ వెల్మల్‌లో బ్యాంకు సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గృహ, వాహన, బంగారం రుణాలను వివరించారు. గుండేల్లి రేఖ, ఫీల్డ్ అధికారి మనోహర్ తదితరులున్నారు.

ఆయిల్‌పాం సాగుతో లాభాలు

కుంటాల: ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ప్రీయూనిక్ (ఇండియా)కంపెనీ లిమిటెడ్ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం కుంటాలలో తురాటి గజ్జారాం అనే రైతు ఐదెకరాల్లో ఆయిల్‌పాం మొక్కలు నాటారు. ఇందులో మండల క్లస్టర్ ఆఫీసర్ ఆముదారి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

దళితులంతా ఐక్యంగా ఉండాలి

నర్సాపూర్(జి): దళితులందరూ ఐక్యంగా ఉండాలని తెలంగాణ దళిత ఐక్య చైతన్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముడుసు సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కుస్లీ గ్రామంలో చైతన్య సదస్సు నిర్వహించగా వారు హాజరై మాట్లాడారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయించి సీఎం కేసీఆర్ దళితుల ఆత్మగౌరవం కాపాడిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ఉప సర్పంచ్ సంతోష్, ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, అడ్వకేట్ రత్నం, అంబేద్కర్ సంఘం నాయకులు భూమేశ్, అనిల్, దయాకర్, రాజలింగు, మహేశ్, ముకుంద్, రాజు, రత్నం, సతీశ్, గంగాధర్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న సత్యనారాయణ

భూమిపూజ

లక్ష్మణచాంద: మండలంలోని పీచరలో శుక్రవారం పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం రూ.10 లక్షలతో చేపట్టే ఆలయ నిర్మాణ పనులను స్థానికులతో కలిసి ప్రారంభించారు. లస్మన్న, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్క్యులర్ ప్రకారం వేతనాలు అందించాలి

నిర్మల్‌చైన్‌గేట్: తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో కార్మికులకు డీఎంఈ సర్క్యులర్ ప్రకారం వేతనాలు అందించాలని అఖిల భారత ట్రేడ్ యూనియన్ సంస్థ జిల్లా అధ్యక్షుడు సిర్ర దేవేందర్ అన్నారు. జిల్లా ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ఖానాపూర్, నర్సాపూర్, భైంసా ఏరియా ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తించే శానిటేషన్ పేషెంట్ కేర్ కార్మికులకు ఫిక్స్‌డ్ వేతనం అందించాలని కోరుతూ శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో వినతిపత్రం అందజేశారు. రోజురోజుకు జిల్లా ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరుగుతుందని.. దానికి అనుగుణంగా సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. పద్మ, ముత్తన్న, పుష్ప, నర్స, రాజమణి, భీమన్న, గంగన్న, లింగమ్మ, కమల, శారద ఉన్నారు.



నినాదాలు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

సాగు విధానంపై అవగాహన

కుంటాల: రైతులు నకిలీ విత్తనాలు విత్తి మోసపోవద్దని ఏవో సోమలింగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పత్తి విత్తే రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. సాగు విధానంలో మెలకువలు రైతులకు వివరించారు. వారి వెంట ఏఈఓలు శ్రీధర్, మహేశ్, గణేశ్, ప్రగతి ఉన్నారు.

జిల్లాకు చేరిన దివ్యాంగుల ఉపకరణాలు

నిర్మల్‌రూరల్: దివ్యాంగ విద్యార్థులకు గతేడాది నిర్వహించిన ఉపకరణాల గుర్తింపు శిబిరంలో గుర్తించబడిన ఉపకరణాలు శుక్రవారం జిల్లాకు చేరుకున్నాయి. గత నవంబర్ 11న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఆలింకో సంస్థ సౌజన్యంతో జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్వహించారు. ఈ శిబిరానికి 305 మంది హాజరుకాగా 285 మందికి వివిధ రకాలైన 410 ఉపకరణాలు అవసరమని అధికారులు గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ నుంచి వివిధ రకాలైన 356 ఉపకారణాలు జిల్లాకు చేరుకున్నాయి. మిగతా ఉపకరణాలు కూడా త్వరలో చేరుకుంటాయని డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. అన్ని ఉపకరణాలు వచ్చిన తర్వాత మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఇందులో జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎస్.ప్రవీణ్‌కుమార్, ఐఆర్పీలు నాగరాజు, రాకేశ్, రవి, విఠల్ పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే ఓనర్లపై కేసు

- నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: మైనర్లకు వాహనాలిస్తే ఓనర్లపై కేసులు నమోదు చేస్తామని నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి అన్నారు. పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాల్లేని 65 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డీఎస్పీ వాహనదారులతో మాట్లాడారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినా.. రాంగ్ రూట్లో వెళ్లినా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కొందరు ట్రాఫిక్ చలాన్లు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ పెట్టుకోవడం లేదన్నారు. నంబర్ ప్లేట్ విరగొట్టినా.. తప్పుగా రాసిన ఫోర్జరీ, చీటింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



వాహనదారులతో మాట్లాడుతున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి, పట్టణ సీఐ పురుషోత్తం

అనంతరం లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న 15 మందికి డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుక్ చేయించారు. ఇందులో పట్టణ సీఐ పురుషోత్తం, ట్రాఫిక్ ఎస్సైలు రాజశేఖర్, దేవేందర్, పలువురు సిబ్బంది ఉన్నారు.

'మీడియాపై దాడి హేయమైన చర్య'

నిర్మల్: ఎమ్మెల్సీగా ఉండి మీడియా ప్రతినిధిపై దాడి చేసిన కౌశిక్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ నేత, జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా బీసీ వర్గాలను బూతులు తిడుతూ కించ పరిచిన వ్యక్తి ఎమ్మెల్సీగా ఉండటానికి అర్హుడు కాదన్నారు. ఇలాంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం, మంత్రి కేటీఆర్‌ను కోరారు.

అందరి సహకారంతోనే మండలాభివృద్ధి

- లక్ష్మణచాంద మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పద్మ



మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

లక్ష్మణచాంద: అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే మండలం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ అడ్వాల పద్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన లక్ష్మణచాంద మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి విన్పించారు.

- ఏవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు 600 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను పంపిణీ చేశామన్నారు. ఈనెల 25 నుంచి రైతుల ఖాతాల్లో వానాకాలం సీజన్ రైతుబంధు డబ్బులు జమవుతాయన్నారు. ఇప్పటివరకు మండలంలో 127 మందికి రైతుబీమా సాయం అందించామని తెలిపారు. మండలంలో 600 ఎకరాల్లో ఆయిల్ పాం సాగు చేయాల్సి ఉండగా.. ప్రస్తుతం 184 ఎకరాల్లో పంట సాగవుతుందని పేర్కొన్నారు. త్వరలో సోన్ మండలం పాక్‌పట్లలో రూ.400 కోట్లతో ఆయిల్‌పాం ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభిస్తారని అన్నారు.
- ఎంఈవో మధుసూదన్ మాట్లాడుతూ.. మండలంలోని 33 ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. త్వరలో అన్ని పాఠశాలల్లో రాగిజావ, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్‌లు అందిస్తామన్నారు. మన ఊరు–మన బడిలో ఎంపికైన 11 పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయని అన్నారు.
- పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రత్యూష మాట్లాడుతూ మండలంలో ఫిబ్రవరి నుంచి మే నెల వరకు ఓపీ కేసులు 8,518, ఐపీ కేసులు 3,34 నమోదైనట్లు తెలిపారు. 42 మంది గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేశామన్నారు. 60 మంది గర్భిణులుండగా ఇప్పటివరకు ఎనిమిది మందికి న్యూట్రిషన్ కిట్లు అందిమన్నారు.
- మండలంలో 9,369 జాబ్ కార్డులున్నాయి. 18 జీపీల పరిధిలో లక్షా 98 వేల మొక్కలు నర్సరీల్లో పెంచుతున్నామని టీఏ గణేశ్ తెలిపారు.
- పంచాయతీరాజ్ ఏఈ విజయ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించామన్నారు.

లక్ష్మణచాంద సర్పంచ్ ముత్యంరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరైన రూ.30 లక్షలను మళ్లించారని అధికారులపై ఆగ్రహం చేశారు. స్పందించిన డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాననడంతో నిరసన విరమించారు. ఇందులో జెడ్పీటీసీ రాజేశ్వర్,వైస్ ఎంపీపీ కల్పనరెడ్డి, ఎంపీడీవో శేఖర్, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా చూడాలి

భైంసారూరల్: ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా చూడాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్ఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా నమోదు, తప్పుల సవరణ, మార్పులు, చేర్పులపై వివరాలు సేకరించాలన్నారు. పోలింగ్ బూత్‌ల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీవో మోజం హుస్సేన్, బీఎల్ఓలు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ ఎంఏ కలీం పరిశీలించారు. విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట ఆర్ఐ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. 13 ఏళ్లవుతున్నా.. పూర్తికాలే..



తానూరు: మండలంలోని మొగ్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 13 ఏళ్ల కిందట ప్రారంభించిన భవనం ఇప్పటికీ పూర్తవలేదు. విద్యార్థుల సౌకర్యార్థం సర్వశిక్ష అభియాన్ నిధులు రూ.10 లక్షలతో పనులు చేపట్టినా.. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పూర్తి చేయలేదు. ప్రస్తుతం ఉన్న తరగతి గదులు విద్యార్థులకు సరిపోవడం లేదని.. అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేయించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: సుభాష్, ఇన్‌చార్జి ఎంఈవో, ఫోన్: 94412 39390